బెలూన్లు ఎగురవేస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 26 : పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండేరి చేతన్‌నితిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున హాజరయ్యారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులో ఉన్న బెలూన్లను ఎమ్మెల్యే పల్లా, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి ఆయన ఎగురవేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు పథకాలను అర్హులైన పేదలకు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి గణతంత్ర దినోత్సవం రోజున లబ్ధిదారులకు పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 47 లక్షల 31 వేల 489 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా జీరో టికెట్‌పై ప్రయాణం చేసినట్లు పేర్కొన్నారు. దీంతో మహిళలకు రూ.70 కోట్ల 21 లక్షల 44 వేలు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు జిల్లాలో ఇప్పటి వరకు 4 లక్షల 69 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో 87 వేల కుటుంబాలకు రూ.13 కోట్ల 47 లక్షల సబ్సిడీ లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఒక్కో నియోజకవర్గానికి మొదటి విడుతగా 3500 గృహాల నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున నిరుపేదలకు రుణాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమిలేని వారికి రూ.12 వేల చొప్పున పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. యాసంగి 2024-25కు సంబంధించి జిల్లాలో సాగు విస్తీర్ణం సుమారు లక్షా 93 వేల 774 ఎకరాలకుగాను వరి లక్షా 79 వేల 900 ఎకరాలు, మక్కజొన్న 9 వేలు, వేరుశెనగ 999, ఇతర పంటలు 3875 ఎకరాల్లో సాగు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతు రుణ మాఫీ ద్వారా జిల్లాలో రూ.2 లక్షల లోపు పంట రుణం తీసుకున్న 54,301 మంది రైతులకు రూ.472 కోట్ల 57 లక్షలను మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం స్టాల్స్‌ను కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

జిల్లా ప్రజా పరిషత్, హనుమకొండ.
టెండరు నోటీసు

ఆర్.సినెం.ఎ8/3938/2014 తేది.25.01.2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ ఆధీనములో గల ఈ క్రింద తెలుపబడిన షటరులను నెలసరి అద్దెపై (3) సంవత్సరముల కాలమునకు కేటాయించుటకు గాను టెండరులను ఆహ్వానించుచున్నాము.

1. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ షటర్ నెం.4,5,6 & 7 (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
2. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ మొదటి అంతస్తులో (754.16 +732.11 Sft.) (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
1. జూలైవాడ రోడు సైడ్ షటర్ నెం.1,2 & 3

టెండర్లు సమర్పించుటకు నిర్ణయించిన తేదీలు

1. టెండర్ దరఖాస్తు స్వీకరించుటకు ఆఖరు తేది.	: 01.02.2025 సా 5.00 గంటల వరకు
2. టెండర్ షెడ్యూలు పంపిణీ చేయు తేది.	: 04.02.2025 సా 5.00 గంటల వరకు
3. పూర్తి చేసిన టెండర్లను స్వీకరించుటకు ఆఖరు తేది.	: 06.02.2025 సా 5.00 గంటల వరకు
4. టెండర్ తెరుచుట & పరిశీలించుట తేది.	: 07 .02.2025 మ 3 .00 గంటలకు

ఇతర వివరములకు కార్యాలయ పని వేళలలో కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ.

బచ్చన్నపేటలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ప్రకాశ్‌రావు

నర్మెటలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్


రఘునాథపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మోహ్సిన్

తరిగొప్పులలో జెండాను ఆవిష్కరించిన ఎస్సై శ్రీదేవి

మువ్వన్నెల జెండా రెపరెపలు

- జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ పార్టీల ఆఫీసుల్లో జాతీయ జెండాల ఎగురవేత
- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- పాఠశాలల్లో కన్నులపండువగా వేడుకలు

నర్మెట, జనవరి 26: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పోలీస్‌స్టేషన్‌లో సీఐ కే అబ్బయ్య, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ కేవీ రామానుజాచారి, మండల పరిషత్‌లో ఎంపీడీవో అరవింద్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మదారపు రవి, పీఏసీఎస్‌లో వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో అయిలయ్య, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పుష్పకుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకుడు బొల్లం అవినాష్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ ప్రకాశ్ రావు, మండల పరిషత్‌లో ఎంపీడీవో మల్లికార్జున్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హమీద్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట మేనేజర్ గురుప్రీత్‌సింగ్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, వైద్యాధికారి శ్రీనివాస్, సీబీఐ ఎదుట మేనేజర్ శివశంకర్, గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి నర్సింహచారి, పీఏసీఎస్ వద్ద చైర్మన్ పూర్ణచందర్, సీఈవో బాలస్వామితో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ పార్టీల కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నూకల బాల్‌రెడ్డి , చంద్రారెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, విద్యానాథ్, రమేశ్, ఎల్లయ్య, వెంకటాచారి, రవీందర్‌రెడ్డి, రమేశ్, నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మసూద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: స్థానిక మండల పరిషత్‌లో ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్‌లో తహసీల్దార్ మోహ్సిన్, పోలీస్‌స్టేషన్‌లో జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్, ఐకేపీలో ఏపీఎం సారయ్య జెండాలను ఆవిష్కరించారు. అశ్వరావుపల్లి పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పోదల లవకుమార్ విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ అందించారు.

దేవరుప్పలలో..

దేవరుప్పల : స్థానిక తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సృజన్‌కుమార్, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, బీజేపీ ఆఫీస్‌లో మండల అధ్యక్షుడు పెదగౌని రాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అప్పిరెడ్డిపల్లి పాఠశాలలో చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను సన్మానించారు. గడ్డం హిమగిరి ఎన్‌జేకేఎస్ ఎస్ సంస్థ పక్షాన 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీదేవి, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ నాగేశ్వర్ చారి, మండల పరిషత్‌లో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగా మాజీ సీడ్స్ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, సిద్దిని మహిపాల్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జడ్పీ సీఈవో మాదురీషా జాతీయ జెండాలను ఎగరవేశారు. యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో డైరెక్టర్ విజయ్‌పాల్ రెడ్డి జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జీపీ కార్యాలయల వద్ద ప్రత్యేక అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్థానిక బస్టాండ్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల పరిషత్‌లో ఎంపీడీవో విజయశ్రీ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో చంద్రన్‌కుమార్, ఏసీపీ ఆఫీస్‌లో ఏసీపీ భీంశర్మ, పోలీస్ స్టేషన్‌లో సీఐ జీ వేణు, వ్యవసాయ మార్కెట్‌లో కార్యదర్శి జన్ను భాస్కర్, ప్రభుత్వాసుపత్రిలో సూపరిండెంట్ సంధ్యారాణి, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐ భాస్కర్‌రావు, డీఎల్‌పీవో కార్యాలయంలో పాపాయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమన్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ శంకరయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామ్‌చరణ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో కర్ణాకర్‌రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పద్మ, పీఏసీఎస్‌లో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీ ఖాసీంనాయక్, ఆర్ఐ అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, మండల పరిషత్‌లో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైలు దూలం పవన్‌కుమార్, ఎం లింగారెడ్డి, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్‌లో చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్‌బాబు, కొత్తపల్లి వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కపిల వాయి వెంకటాచారి, ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ సిద్ధార్థ్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ చంద్రమోహన్, మండల పరిషత్‌లో ఎంపీడీవో నాగశేషాద్రిసూరి, పోలీస్‌స్టేషన్‌లో ఎసై రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ నల్ల అండాళు, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సిందె రామోజీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

చిల్పూరులో..

చిల్పూరు : స్థానిక తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్‌లో ఎంపీడీవో శంకర్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, చిల్పూరు ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీప్రసన్న, కాంగ్రెస్ ఆఫీస్‌లో మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, బీజేపీ ఆఫీస్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంట ఉపేందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, సీనియర్ అసిస్టెంట్ కల్వల శ్రీనివాస్, ఆర్ఐ చీకటి వినీత్, ఎంపీవో మధుసూదనాచారి, ఏపీవో మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అప్పిరెడ్డిపల్లిలో గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న టీచర్లు

లింగాలఘనపురంలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ రవీందర్

జఫర్‌గఢ్‌లో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ శంకరయ్య

కొడకండ్లలో జెండాను ఆవిష్కరిస్తున్న సిందె రామోజీ

చిల్పూరులో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ సరస్వతి

దేవరుప్పలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకుల జెండా వందనం

పాలకుర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న నవీన్

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య జెండావందనం

కాంగ్రెస్ పాలనలో పేదలకందని సంక్షేమ పథకాలు : పల్లా

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న పల్లా

జనగామ చౌరస్తా, జనవరి 26 : కాంగ్రెస్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం యశ్వంతాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించింది గ్రామ సభలు కాదని, గ్రామ రసాభాసలని విమర్శించారు. ఒక్కో గ్రామంలో 300 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 30 మందికి మాత్రమే ఇస్తామంటున్నారని తెలిపారు. అవి కూడా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఇస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతల కుటుంబాలకు ఉద్యోగాలుంటాయి, ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారు, అయినా వారికే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కావాలట.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. ఇదిలా ఉండగా జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ, జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో మాధురీషా, మున్సిపల్ ఆఫీస్‌లో కమిషనర్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

రహదారిపై గుంతలను పూడ్చిన యూత్ సభ్యులు

చిల్పూరు, జనవరి 26 : మండంలోని మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు, రోగులు ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో డీకే యూత్ సభ్యులు స్పందించారు. ఆదివారం శ్రమదానం చేసి గుంతలను పూడ్చివేయించారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని శివకుమార్, కోడం సాయి కిరణ్, చిమ్మ శ్యామ్, నామాల రణధీర్, బూర భరత్, బోగం ప్రవీణ్, దామెర కిషన్, దామెర రాకేశ్, ఉదేమారి రాజు, బోగం వివేక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి రైతుదీక్షను విజయవంతం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 26 : ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసగించిన కాంగ్రెస్ సర్కారు వైఖరికి నిరసనగా సోమవారం నియోజకవర్గ కేంద్రంలో రైతుదీక్ష చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం స్థానిక బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహం వద్ద చేపట్టే దీక్ష స్థలాన్ని ఆయన పరిశీలించారు. రాజయ్య మాట్లాడుతూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు దీక్ష కొనసాగుతుందన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పీటీసీ మారపాక రవి, మాజీ సర్పంచ్ సురేశ్‌కుమార్, కనకం గణేశ్, చిట్టిబాబు, గాదె రాజు, గుండె మల్లేశ్, ఆకారపు అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బండి సంజయ్ జాగీర్ కాదు : కడియం

జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వం అనేది కేంద్ర మంత్రి బండి సంజయ్ అయ్యది కాదు, మరోకరి జాగీరు కాదు అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేర పేదలకు ఇళ్లు ఇస్తామంటే కేంద్రం నుంచి నిధు లు ఇవ్వమని బండి సంజయ్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాం పు క్యారాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విలేకరులు సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనేది ఫెడరల్ సెటప్ అని, దేశంలోని అన్ని రా ష్ట్రాలు కలిస్తేనే కేంద్రం ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలు కేంద్రానికి చెల్లిస్తున్న ట్యాక్స్‌లో 50 శాతం నిధులు కూడా తిరిగి ఇవ్వడంలేదని ఆయన విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉంటే ప్రధాని మోదిని ఒ ప్పించి రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు వేలాది కోట్ల నిధులు కేంద్రం ఇస్తుంటే మేము వద్దనడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందడం బీజేపీకి ఇష్టం లేదని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగంలోని మూలసూత్రాలను మార్చేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఎస్సీ వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా పోరాడుతున్నారని, ఈ నేపథ్యంలో కేంద్రం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం సంతోషకరమని అన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, VALUGUBELLY RANGA REDDY (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI RANGAREDDY (OLD NAME), To VALUGUBELLY RANGA REDDY (New Name) for all purposes.

CHANGE OF NAME
I, VALUGUBELLY SAR REDDY, s/o, VALUGUBELLY MALLA REDDY R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SAR REDDY, S/O. V. MALLAREDDY(OLDNAME), To VALUGUBELLY SAR REDDY, s/o VALUGUBELLY MALLA REDDY (New Name) for all purposes.

WANTED
jobs Apply Now!
★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.) Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

CHANGE OF NAME
I, VALUGUBELLY LACHAMMA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI LACHAMMA (OLD NAME), To VALUGUBELLY LACHAMMA (New Name) for all purposes.

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

CHANGE OF NAME
I, VALUGUBELLY SHIRESHA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SHIRISHA (OLD NAME), To VALUGUBELLY SHIRESHA (New Name) for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
రికవరి సెక్షన్ ఆర్ఓ రంగారెడ్డి
హయత్‌నగర్ బ్రాంచ్ (13315)
డి.నెం.7-76, నేషనల్ హైవే-9, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505. ఫోన్ నెం.040-24200300

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క నార్సింగి బ్రాంచి అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి కెనరా బ్యాంక్ హయత్‌నగర్ బ్రాంచి (13315)కు బకాయిలు + దానిపై వర్తించిన వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 28 ఫిబ్రవరి 2025న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ.

ఇ-వేలం తేది & సమయం: 28-02-2025న మ. 12.30 గం. నుండి మ.